నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
10 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు పల్నాడు







రైతులను ముంచేసిన కోల్డ్ స్టోరేజ్








# అక్రమాల పుట్ట... కోల్ట్ స్టోరేజీల చిట్టా..!!

- కోల్డ్ స్టోరేజీల నిర్వహణలో కోకొల్లలుగా అక్రమాలు
- ఫైర్, ఎన్వోటి అనుమతులకు దూరంగా కోల్డ్ స్టోరేజీలు
- అగ్గి రేగితే.. మిర్చి బుగ్గే..
- కోల్డ్ స్టోరేజీల భద్రతపై విచారణ ఏది
- కోల్డ్ స్టోరేజ్ నిర్వహణను పట్టించుకోని జిల్లా, రాష్ట్ర అధికారులు
- లోపాలపై న్యాయ పోరాటానికి సిద్ధం అంటున్న రాజకీయ పార్టీలు
- గుంటూరులోని 99 కోల్డ్ స్టోరేజ్లకు అనుమతులున్నాయా..?

**గుంటూరు జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**

గుంటూరు కేంద్రంగా దేశ విదేశాలకు ప్రధాన వాణిజ్య పంటగా ఎగుమతి అయ్యే మిర్చి రైతుల పంటకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించడంలో ఘోరంగా విఫలమైంది. నకిలీ విత్తనాలు మొదలుకొని పురుగు మందులు, బయో ఉత్పత్తులు, ఎరువుల కల్తీలను దాటుకొని పంట పండించినా రైతుకు గిట్టుబాటు కల్పించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. రైతులకు అండగా ఉండి నష్టపోకుండా మాసే పర్యవేక్షణ బాధ్యతలు కలిగిన సంబంధిత శాఖ అధికారులు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో ఉన్న మిర్చి కోల్డ్ స్టోరేజ్ వైపు కన్నెత్తి కూడా చూసే సాహసం చేయలేకపోతున్నారు. ఓవైపు ఆరుకాలం కష్టించి పండించడం మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక విల పిస్తున్న రైతాంగం ఒకవైపు.. ఎవరి ఎటు పోయిన మా మామూళ్లు మాకు వస్తే చాలనే అధికార యంత్రంగా మరోవైపు. వెరసి రైతుల జీవితాన్ని నాశనం చేస్తున్నాయి. నానాటికి ఆర్థిక నష్టాలతో అప్పులు ఊబిలో కొట్టుమిట్టాడుతోన్న రైటంగానికి గుంటూరులల జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సహకారం ఏ మాత్రం లేదన్నది కఠోర వాస్తవం.

**కోల్డ్ స్టోరేజ్ నమ్ముకుంటే బూడిదేనా...?**

మిర్చి ధరలు పతనమవుతున్న పరిస్థితులలో పండించిన పంటను నష్టానికి రైతు అమ్ముకోలేక కోల్డ్ స్టోరేజ్ లను నమ్ముకుని వాటిలో భద్రపరచుకుందామన్న అక్కడా భద్రత కరువవుతుంది. కోల్డ్ స్టోరేజిల్లో దాచుకున్న మిర్చి పంటను అడ్డం పెట్టుకొని కొంతమంది కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలు రైతుల మిర్చిని బ్యాంకులలో తనఖా పెట్టి లోన్లు తెచ్చుకున్న తీరు ఈ మధ్యకాలంలో మనం చూస్తూనే మిగతా 3వ పేజీలో

# గుంటూరు నగరానికి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం గుంటూరు నగరానికి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించిందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఆయన గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్ లో పలు వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రెండు ప్రధాన కారణాలతో బస్టాండును పరిశీలించినట్లు చెప్పారు. మొదటిది కేంద్ర ప్రభుత్వం ప్రతి పట్టణానికి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించబోతుందన్నారు.మంగళగిరి కి వేరుగా గుంటూరుకు వేరుగా ఈ బస్సులు కేటాయిస్తారని చెప్పారు అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒక గుంటూరు పట్టణ ప్రాంతానికి 100 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఒకసారి బస్సుకు చార్జింగ్ చేస్తే ఎలక్ట్రిక్ బస్సులు సుమారు 200 కిలోమీటర్లు. ప్రయాణిస్తాయని చెప్పారు. ఈ బస్సుల్లో అన్ని వసతులు ఉంటాయని వెల్లడించారు. పి పి పి పద్ధతిన వైబిలిటీ గ్యాప్ ఇచ్చి కిలోమీటర్ కు రూ. 25 ఎక్కడైతే డేఫిషిట్ వస్తుందో దాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. అయితే ఈ 100 బస్సులను నిర్వహించాలంటే ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ సదుపాయాలు అవసరమని చెప్పారు. సుమారు 5 ఎకరాల స్థలంలో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు, చార్జింగ్ ప్రాంతాలతో కూడిన కొంత స్థలం అవసరమని సూచించారు. దీని దృష్ట్యా అధికారులతోనూ, ఏపీఎస్ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ కొనకళ్ళ నారాయణ తోనూ మంత్రి పెమ్మసాని సమావేశమయ్యారు. అన్న ఎన్టీఆర్ ప్రజా సౌకర్యార్థం సుమారు 20 ఎకరాలకు పైగా ఉన్న స్థలంలో బస్టాండ్ ను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేశారని చెప్పారు.అందులో నుంచి ఒక ఐదు ఎకరాల స్థలాన్ని ఈ ఎలక్ట్రికల్ బస్సులకు మిగతా 3వ పేజీలో





- కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి
- గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్‌లో వసతులు పరిశీలన
- ఒకసారి రీఛార్జి చేస్తే 200 కిలో మీటర్ల ప్రయాణం
- రీఛార్జ్, బస్సులో నిర్మాణ కోసం 5 ఎకరాలు అవసరం

### టెన్త్ పరీక్షలు రాసే వారికి
# ఆర్టీసీ గుడ్ న్యూస్..!



- ఈనెల 17 నుంచి టెన్త్ పరీక్షలు
- పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఏపీలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. పదో తరగతి పరీక్షల వేళ ట్రాఫిక్ రద్దీ, దూర ప్రాంతాల్లో ఉండే పరీక్ష కేంద్రాల కారణంగా ఎదురయ్యే ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు అనుమతించాలని నిర్ణయించింది. తద్వారా వారు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేందుకు వీలు కలుగుతుందని ఆర్టీసీ తెలిపింది.ఈ నెల 17 నుంచి ఏపీలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నెలాఖరు వరకూ జరిగే ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.49 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరి కోసం ప్రభుత్వం 3450 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటికి చేరుకునేందుకు ఆయా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ వెల్లడించింది. పరీక్షా కేంద్రానికి వెళ్లడంతో పాటు తిరిగి ఇంటికి చేరుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయొచ్చని తెలిపింది. అయితే ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో మాత్రమే ఇలా పదో తరగతి విద్యార్థులను టికెట్ లేకుండా ఉచితంగా ప్రయాణానికి అనుమతిస్తారు. బస్సు ఎక్కాక విద్యార్థులు తమ హాల్ టికెట్ ను కండక్టర్ కు చూపిస్తే సరిపోతుంది. అలాగే తిరుగు ప్రయాణంలోనూ ఇలాగే చేస్తే సరిపోతుంది. ఈ మేరకు విద్యాశాఖతో పాటు ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు చేయబోతున్నారు. ఈ సౌకర్యాన్ని పదో తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

## మహిళలకు చీరలు పంపిణీ




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక అరండల్ పేట 13వ లైన్ రెండవ అడ్డ రోడ్డు లోని పూలే అంబేద్కర్ లిటరేచర్ సెంటర్లో షెడ్యూల్ క్యాస్ట్ ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్ పి ఐ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళలను రాజకీయంగా పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు సొసైటీ స్థాపించడం జరిగిందన్నారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి అని పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు పనిచేసే వారి నుండి పని ఇచ్చే వారిగా తయారవ్వాలని కోరారు. క్రిస్టియన్ ఎస్ టి ఎస్ సి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేత సుదర్శన్ ప్రకాష్ మాట్లాడుతూ మైనార్టీలు రాజకీయం గా,ఆర్థికంగా వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడాలన్నారు.రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఏసు పాదం మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి మిమ్మల్ని పథకాలు అందుబాటులో ఉన్నాయని వినియోగించుకోగలరన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ లక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో చార్వాక యువజన సంఘం అధ్యక్షుడు చిన్నం డేవిడ్ విలియమ్స్,అంబేద్కర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావానికి భవిష్యత్తులో మంచి గుర్తింపు



మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బలోపేతంకు మహిళ లోకం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న మహమ్మద్ లక్ష్మి రహమతునిస కు త్వరలో మంచి ప్రాధాన్యం కల్పిస్తామని మాజీ మంత్రి చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహమ్మద్ లక్ష్మి రహమతునిస ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని, తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన అన్ని కార్యక్రమాలలో మహమ్మద్ లక్ష్మి రహమతునిస చురుగ్గా పాల్గొంటూ కార్యక్రమాలను విజయవంతం చేయటం అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమం కోసం, ప్రజా పాలన అందిస్తున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను మహిళలకు చేరువ చేయటంలో మహమ్మద్ లక్ష్మి రహమతునిస విశేషంగా కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత తెలుగుదేశం పార్టీ నాయకురాలు మహమ్మద్ లక్ష్మి రహమతునిస మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆది నుంచి మహిళలకు సముచిత గౌరవాన్ని అందిస్తుందని, రాజ్యా ధికారంలో కూడా మహి ళలను భాగస్వామ్యం చేయాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, మంత్రిత్వ శాఖలో కూడా కీలకమైన శాఖలను మహిళలకు కేటాయించి , వారు సమర్థవంతంగా పని చేసే విధంగా స్వేచ్ఛ కల్పిస్తున్నారని ఆమె తెలిపారు. యువ నాయకులు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థిని, విద్యార్థుల పురోభివృద్ధికి విద్యా శాఖలో సమూల మార్పులు తెస్తూ బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. చదువుకున్న ప్రతి మహిళకు ఉపాధి కల్పనకు మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారన్నారు. అలాగే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మహిళలకు వెన్నుదన్నుగా నిలబడుతూ పార్టీలో కష్టపడిన మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించే విధంగా కృషి చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి గాంధీ క్లబ్ ఇంటర్నేషనల్ అంకిరెడ్డి రమేష్ నాయుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని వరకోటి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్‌పై స్నేహితుడు దాడి

**తెనాలి, మేజర్ న్యూస్ :** నర్సింగ్ విద్యార్థినిని తనకు పరిచయం చేయలేదని ఆటోడ్రైవర్‌పై స్నేహితుడే దాడి చేసి గాయపర్చాడు. పోలీసులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన రాయల మణికంఠ ఆటో నడుపుతుంటాడు. రామలింగేశ్వరపేటలోని ఓ నర్సింగ్ కళాశాలకు ముగ్గురు విద్యార్థులను రోజూ తీసుకెళుతుంటాడు. ఈ ముగ్గురిలో ఒక విద్యార్థిని తనకు పరిచయం చేయాలని మణికంఠను అతని మిత్రుడు నాగుల కోరాడు. దీనికి నిరాకరించడంతో మణికంఠపై నాగుల అతని స్నేహితుడు ప్రమోద్ దాడి చేయాలనుకున్నారు. ఆదివారం ముత్తెంశెట్టిపాలెంకు బాడుగకు వెళ్లాదని తెలుసుకుని వెళ్లి అతనిపై దాడి చేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**యువకుడిపై దాడి**

తీన్‌మార్ కొడుతున్న యువకుడిపై ఇద్దరు దాడి చేసి గాయపర్చారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన నరసింహ తీన్‌మార్ కొడుతుంటాడు. ఆదివారం ఓ మతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళుతుండగా రామలింగేశ్వరపేటలోని రైస్‌మిల్లు సమీపంలో తీన్‌మార్ ఆపాలంటూ జూపల్లి వంశీ, ప్రమోద్ నరసింహాతో వాదనకు దిగారు. అంతటితో ఆగకుండ రాయితో అతనిపై దాడి చేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నకరికల్లులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ పుల్లారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని అన్నారు. మండలంలో ప్రజలు ఏ శాఖకు సంబంధించిన సమస్యలు ఉంటే ఆర్జీల ద్వారా ఆ శాఖల అధికారులు దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

# ఘనంగా అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ వార్షికోత్సవ వేడుకలు






**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని బోయపాలెంలో గల అనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ 19 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్ సామినేని కోటేశ్వరరావు అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో శ్రీ అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ 19వ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి శనివారం సాయంత్రం సంస్థ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమమునకు యూనియన్ బ్యాంక్ డి . జి.ఎం. గుంటూరు రీజనల్ హెడ్ సయ్యద్ జవహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో సయ్యద్ జవహర్ మాట్లాడుతూ ప్రతి మనిషి మరియు సంస్థ శ్రీ అనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ మేనేజ్మెంట్ని ఆదర్శంగా తీసుకొని ఆర్థిక క్రమ శిక్షణ, మానవ సంబంధాలు మరియు ఉద్యోగుల సంక్షేమం అలవర్చుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బంధు మిత్రులు శ్రేయోభి లాషులు ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మిల్లు ఆవరణ నందు జరిగిన ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు, కార్మికులకు మరియు సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరించారు. మేనేజింగ్ డైరెక్టర్ సామినేని కోటేశ్వరరావు మహిళాదినోత్సవాన్ని పురస్కరిం చుకొని శుభకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మెడికల్ కాలేజీ లో మెరిట్ సీట్ సాధించి నాలుగు సంవత్సరాలు ప్రసాద్ సీడ్స్ స్పాన్సర్ షిప్ తో చదువుకొని ఈ రోజు డాక్టర్ గా మన సమాజం లోకి అడుగు పెడుతున్న డాక్టర్ ప్రజ్ఞశ్రీ మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులందరు డాక్టర్ ప్రజ్ఞశ్రీ ని ఆదర్శముగా తీసుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ ఏరియా హెడ్ షేక్ రియాజ్అహ్మద్, యాక్సిస్ బ్యాంక్ ఏరియా అసిస్టెంట్ హెడ్ %%. కోటేశ్వరావు, యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ రాజేంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ రిటైర్డు మేనేజర్ రాజు, యూనియన్ బ్యాంక్ రిటైర్డు సీనియర్ మేనేజర్ వెంకయ్య అతిథులుగా పాల్గొన్నారు.

# మహిళల పాత్ర అనిర్వచనీయం



▸ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

▸ ఎమ్మెల్యే కార్యాలయంలో డ్వాక్రా, అంగన్వాడీ మహిళలకు ఘన సత్కారం

గుంటూరు, మేజర్ న్యూస్ : సమాజంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, ఇల్లాలుగా, ఉద్యోగినిగా, తల్లిగా, చెల్లిగా అనేక రూపాల్లో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించే శక్తి అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో డ్వాక్రా, అంగన్వాడీ మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరి సామర్థ్యంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు సత్వరంగా అందుతున్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత, స్వావలంబన దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్తగా, ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు తోడ్పాటు అందించనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.

# అక్రమాల పుట్ట - కోల్డ్ స్టోరేజీల చిట్టా..!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాం. కొన్ని కోల్డ్ స్టోరేజ్ లకు కనీసమైన ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించకపోవడం, గతంలో నిర్మించిన కోల్డ్ స్టోరేజీలు భద్రత విషయంలో రీ మోడలింగ్ చేయలేకపోవడం వలన అగ్ని ప్రమాదాలు జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. కోల్డ్ స్టోరేజ్ లను నమ్ముకుంటే పొరపాటున అగ్గిరాజుకుంటే రైతులకు మిగిలేది బూడిదే. నష్టపోయాక ఎవరు ఎన్ని మాటలు చెప్పినా నష్టపరిహారం వచ్చే పరిస్థితి నిబంధన ప్రకారం అయితే లేదు. కోల్డ్ స్టోరేజ్ దగ్గర పొరపాటున ప్రమాదం జరిగితే నష్టపోతామనే భయం రైతులను వెంటాడుతోంది. గుంటూరు నగరం పరిధిలో దాదాపుగా 99 కోల్డ్ స్టోరేజీలు మిర్చి పంట దాచుకోవడానికి అనువుగానే ఉన్నప్పటికీ ఏ ఒక్క దానికి ఎం జి. డి పర్మిషన్ గాని ఫైర్ సేఫ్టీ అధికారులు అనుమతి గాని లేవని తెలిసింది. వివరాల్లోకి వెళితే...

దుగ్గిరాలలో శుభం మల్లీశ్వరి కోల్డ్ స్టోరేజ్లో రెండు నెలల క్రితం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బ్లా 15 వేల బస్తాల పసుపు అగ్నికి ఆహుతి కాగా ఆరు జిల్లాల రైతులు రూ. కోట్లలో నష్టపోయారు. ఇంత వరద చాలా మందికి సరైన పరిహారం అందిన దాఖలాలు లేవు. దుగ్గిరాల అగ్నిప్రమాదం అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న అధికారు లు కోల్డ్ స్టోరేజ్ లైసెన్సుల రెన్యువల్ ప్రక్రియను కొంత జటిలం చేశారు. ఫైర్ సేఫ్టీ (అగ్ని భద్రత)కి సంబంధించిన నిబంధనలు పాటిస్తేనే. లైసెన్సు పునరుద్ధరణ జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో జరిగిన పలు సంఘటనలను పరిశీలిస్తే గుంటూరు నుండి నల్లపాడు రోడ్డులో గల పలు కోల్డ్ స్టోరేజీలు, గుంటూరు నుండి చిలకలూరిపేట వైపు ఉన్న పలు కోల్డ్ స్టోరేజీలో పలుమార్లు ప్రమాదాలకు గురై అగ్ని ప్రమాదం జరిగిన సంఘటనలు ఇంకా జిల్లా ప్రజలు మరువలేదు. ఇందుకు పత్తి మిల్లులు కూడా మినహాయింపు ఏమీ లేదు.

**సుమారు 20 ఏళ్ల క్రితమే కోల్డ్ స్టోరేజీల నిర్మాణం..**

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కోల్డ్ స్టోరేజీలు చాలా వరకు 20 ఏళ్ల క్రితం నిర్మించినవే. అప్పటినుండి కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి అనుమతులు జారీ చేసే చట్టంలో అనేక మార్పులు వచ్చాయి. నూతన ఫైర్ సేఫ్టీ విధానం వాటికి ఎంతవరకు వర్తిస్తుందన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఈ విషయంలో అటు అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులతో కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాల అసోసియేషన్ సంప్రదింపులు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో దాదాపు 20 కోల్డ్ స్టోరేజ్లకు లైసెన్సు రెన్యువల్ అనుమతులు కావాల్సి ఉంది. అన్ని లైసెన్సులు రెన్యువల్ కావాలంటూ కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్ నాయకులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. 2014–2019 వరకు కోట్టిపోకేజ్ ల ఫైర్ సెఫ్టీని పరిశీలించి, నిరభ్యంతర సర్టిఫికేట్ ఇచ్చే అధికారం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులకు గతంలో ఉండేది. జిల్లా స్థాయిలో భారీగా అవినీతి జరుగుతుందన్న ఫిర్యాదుల మేరకు జగన్ ప్రభుత్వం బాధ్యతను రాష్ట్ర అధికారులకు అప్పగించింది. ఫలితంగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని స్టోరేజ్ లపై కూడా నిరభ్యంతర సర్టిఫికెట్లు వచ్చాయి. అందుకోసం రాష్ట్ర అధికారులు జిల్లాకు ఒక బ్రోకర్ని ఏర్పాటుచేసుకున్నట్లు తెలిసింది. ఆశేషంలోని ఒక వ్యక్తి ద్వారా అక్రమ వసుళ్ళ కార్యక్రమం నిర్వహించినట్లు తెలుస్తోంది. కొందరు అధికారులు ఈ విషయంలో దూకుడుగా ఉన్నారని, ఎన్ జి టి, ఫైర్ సేఫ్టీ పర్మిషన్ లతో పని లేదని కూటమి ప్రభుత్వంలో ఏదైనా సాధ్యమేనని రాష్ట్ర అధికారులను మచ్చిక చేసుకుంటే అంతా సవ్యంగా సాగిపోతుందని, అనుమతుల గురించి అడిగే వారే ఉండాలని కొంతమంది పార్టీ నాయకులు కూడా భరోసా ఇస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

**అఫిడవిట్ ఎంతవరకు**

కోల్డ్ స్టోరేజ్ల లైసెన్సులను పునరుద్ధరించేందుకు యజమానుల వద్ద అఫిడవిట్ తీసుకుంటున్నామని ప్రమాదాలు జరిగితే ఆయా కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలు బాధ్యత తీసుకుంటాయని అధికారులు చెబుతున్నారు. యాజమాన్యంగా బాధ్యత తీసుకునే పరిస్థితి ఉంటే ఈ ప్రభుత్వ చట్టాలు నిబంధనలు దేనికంటూ మిర్చి రైతులు మిర్చి రైతులు, రైతు సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగి రూ. కోట్ల సరుకు అగ్నికి ఆహుతి అయితే కోల్డ్ స్టోరేజీలో ఇచ్చే రాతపూర్వకంగా ఇచ్చే హామీ పత్రం రైతుల ప్రయోజనాలను ఎంత వరకు పరిరక్షిస్తుందన్నది అంతుపట్టని ప్రశ్న, కోల్డ్ స్టోరేజ్ లైసెన్సు రెన్యువల్ కోసం యజమానులు ఇస్తున్న అఫిడవిటీకు విధిమైన పట్టబద్ధత లేదని కొందరు అధికారులు సైతం అంగీకరిస్తున్నారు. ప్రస్తుతం లైసెన్సుల పునరుద్ధరణ కోసం కొన్ని కోల్డ్ స్టోరేజ్ యజమానులు సరైన ఇన్సూరెన్స్ చేయకుండానే చేసినట్లు అఫీడవిట్లో చూపుతున్నారు. పాత ఇన్సూరెన్స్ పత్రాలను కూడా చూపించి ప్రభుత్వ అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని కొందరు సిబ్బంది గుర్తించారు. అటు వంటి లైసెన్సులను రెన్యువల్ చేస్తే భవిష్యత్తులో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.

**అగ్గి రేగితే.. మిర్చి బుగ్గే**

భవనాల నిర్మాణంలో అనుసరించాల్సిన నియమ నిబంధనలు ప్రకారం 15 మీటర్ల కన్నా ఎక్కువ(మూడు అంతస్తులు) ఎత్తున నిర్మాణం జరిగితే ఖచ్చితంగా ఫైర్సేఫ్ ఉండాలి. బిల్డింగ్ చుట్టూ అగ్నిమాపక వాహనం తిరిగేలా ఖాళీ వదలాలి. అగ్ని మాపక వాహనం లోపలికి వెళ్లడానికి తగినంత స్థలం వదిలి నిర్మాణాలు చేపట్టాలి అయితే గుంటూరు నగరానికి చుట్టుపక్కల ఉన్న కోల్డ్ స్టోరేజ్ లతోపాటు పల్నాడు జిల్లా పరిధిలో ఉన్న కోల్డ్ స్టోరేజీలలో కూడా కనీస జాగ్రత్త చర్యలు లేకపోవడం, అగ్ని రగిలితే అందులో నుంచి వచ్చే బుగ్గే మిగులుతుంది. కారం నుండి వచ్చే కోర్ వల్ల ప్రమాద నివారణ చర్యలు కూడా చాలా ఆలస్యంగా జరిగే అవకాశం ఉంది. ఈ కారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేని వాటిల్లో మిర్చిని భద్ర పరచడం రైతులకు నాటదాయాకమే.

**జిల్లాలోని 99 కోల్డ్ స్టోరేజీలకూ అనుమతులు లేనట్లే...**

గుంటూరు పరిసర ప్రాంతాలలో 101 కోల్డ్ స్టోరేజ్ లు ఉండగా వాటిలో 99 మాత్రమే పర్మింగ్ లో ఉన్నాయని జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడిఎం రాజాబాబు స్పష్టం చేస్తున్నారు. అగ్నిమాపక శాఖ నిబంధనలు, కొత్తగా వచ్చిన జీఓ ల ప్రకారం ఎన్వీటీ నిబంధనలకు ఇవి లోబడి లేవని అధికారుల పేర్కొంటున్నారు. కొత్త నిబంధన ప్రకారం అన్ని కోల్డ్ స్టోరేజ్ లనూ రీ మోడలింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లక్షల ఖర్చు పెట్టి రీ మోడలింగ్ చేసే బదులు అధికారులకు నయానోభయానో ఇచ్చి కాలం వెళ్ల తీసుకుందాముని ఆలోచనలో కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశం పై పలు రాజకీయ పార్టీలు న్యాయస్థానాలు ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ఉద్యమాలకు కార్యచరణ తీసుకుపోతున్నట్లుగా తెలిసింది.

**కోల్డ్ స్టోరేజీల భద్రతపై విచారణ ఏది...?**

నిబంధనలను పాటించాల్సిన అన్ని కోల్డ్ స్టోరేజ్ ల యాజమాన్యాలు, అధికారులను గుప్పెట్లో పెట్టుకుని వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నాయి. గుంటూరు జిల్లా పరిధిలో ఉన్న కోల్డ్ స్టోరేజ్ లన్ని నిబంధనల మేరకు పనిచేస్తున్నాయో లేదో పర్యవేక్షించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ తో పాటు అగ్నిమాపక శాఖ అధికారులకూ ఉంది. కానీ ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం విశేషం. వ్యాపారులను కదిలిస్తే కూటమి నేతలతో తలనొప్పులు వస్తాయి అన్న ఆలోచనల తోనే మిన్న కుండి పోతున్నారనే విమర్శలు లేకపోలేదు. మిర్చికి ధర లేక తీవ్రంగా నష్టపోతున్న మిర్చి రైతాంగానికి కోల్డ్ స్టోరేజ్ లలో దాచుకున్న భద్రత కరువవుతున్న నేపథ్యం గుంటూరులో ఉంది. వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి జోక్యం చేసుకొని కోల్డ్ స్టోరేజ్ ల నిర్వహణ పద్ధతులు, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనలపై తక్షణ చర్యలు చేపట్టాలని మిర్చి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహా ధర్నాను జయప్రదం చేయండి



గుంటూరు మేజర్ న్యూస్ : ఉపాధి హామీ చట్టం రక్షణ – వ్యవసాయ కార్మికుల డిమాండ్ సాధన కోసం మార్చి 12వ తేదీన విజయవాడ నగరంలో ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం జిల్లా కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలకు ఉపయోగకరంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్లో నిధులు తగ్గించిందని తెలిపారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు అనేక మార్పులు తీసుకొచ్చారని సమ్మర్ అలవెన్స్ పలుగు సాన పెట్టడానికి చెల్లించే డబ్బులను ప్రభుత్వం ఇవ్వటం లేదని అలాగే మంచినీటికి కూడా డబ్బులు ఇవ్వటం లేదని తెలిపారు. అందువల్ల సమ్మర్ అలవెన్స్ 30 శాతం కలపాలని, ప్రతివారం స్లిప్పులు, పనిముట్లు, మహధర్నాలో ఉపాధి కూలీలు, పేద ప్రజలు, వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తీవ్రమైన అతివృష్టి అనావృష్టికి తోడు వ్యవసాయ సంక్షోభం వల్ల కూలీలు చేసే పనులు స్థానంలో యంత్రాల ప్రవేశం వల్ల గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు పనులు లేక లక్షలాదిమంది వలస పోతున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో రాజధాని ప్రాంతంలో పనులు లేక వ్యవసాయ కార్మికులు సుదీర ప్రాంతాలకు వలస పోతున్నారని అలాగే ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఆటోలలో కూలి పనులకు వెళ్తూ ప్రమాదాలు గురవుతున్నారని వీరికి ఎటువంటి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రతి దళిత వాడకు రెండు ఎకరాలు స్మశాన స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. పై సమస్యలపై జరిగే ఏంటి వెళ్తున్నారా ఈనెల 12వతేదీన జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు వ్యవసాయ కార్మిక మహిళా కన్వీనర్ బి. కోటేశ్వరి, వ్యవసాయ కార్మిక సంఘం మంగళగిరి మండల అధ్యక్షులు జి .అజయ్ నాయకులు వై.బ్రహ్మేశ్వరరావు, బి. అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరానికి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించి, ఎలక్ట్రికల్ నిర్వహణ దృష్ట్యా ఇక్కడ ఉన్న ఆర్టీసీ గ్యారేజ్ ను మరో ప్రాంతానికి తరలించాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇలా తరలించడం ద్వారా ఉన్న ఖాళీ స్థలాలను ఉపయోగించి ఆర్టీసీకి ఆదాయాన్ని పెంచే ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. ఈ ప్రణాళికలు రెంటికి ఎలాంటి ఆలోచనలు చేయాలి అనే కోణంలో భాగంగా ఎన్టీఆర్ బస్టాండ్ ను తాను పరిశీలించినట్టు చెప్పారు. బస్టాండ్ అనేది పేద వాళ్లకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన రవాణా మార్గం. ఇలాంటి రవాణా మార్గాన్ని ఆత్యాధునిక సౌకర్యాలతో టాయిలెట్స్, తదితర అవసరాలతో పాటు ఆదాయ మార్గాలకు కూడా అవకాశం కల్పిస్తూ ఏర్పాట్లు చేయాలనేది తమ ఉద్దేశం అని చెప్పారు ఇందుకోసం చర్యలు తీసుకుంటామన్నారు.

**ఎన్టీఆర్ బస్టాండ్ పరిశీలన**

ఎన్టీఆర్ బస్టాండ్ పరిశీలనలో భాగంగా తొలుత పెమ్మసాని బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులతో మాట్లాడారు. ఆర్టీసీ మేనేజ్మెంట్ అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సుల రాకపోకల వేళలు, మరుగుదొడ్ల శుభ్రత, విచారణ కేంద్రాల సిబ్బంది తదితర అంశాలపై ప్రయాణకులకు ఇక్కట్లు ఉన్నాయా! లేవా! అనే అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసీ కార్గో సర్వీసుల కౌంటర్లను పరిశీలించారు. అక్కడి వినియోగదారులతో మాట్లాడుతూ బుకింగ్ సేవలలో ఏదైనా లోపాలు ఉంటే చెప్పమని అడిగారు. దీంతో స్పందించిన వినియోగదారులు బుకింగ్ కౌంటర్లు తక్కువగా ఉండటం వల్ల బుకింగ్ లకు ఎక్కువ సమయం పడుతుంది అని, ఎండల్లో వచ్చేవారు గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన పెమ్మసాని పార్సిల్ సర్వీస్ కాంట్రాక్టర్ ను పిలిచి అదనపు బుకింగ్ కౌంటర్లను వెంటనే ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. బుకింగ్ చేసుకోవడానికి వచ్చే ప్రజల కోసం కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, జీఎంసి డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి రవికాంత్, ఆర్టీసీ ఈడీ నాగేంద్ర ప్రసాద్, ఈ.డీ.ఏ. రవి వర్మ, గుంటూరు–2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

బొమ్మినేని పద్మా అనబడే నేను నా భర్త ద్వారా సంక్రమించిన ఆస్తిని 95 60/2023 గల డాక్యుమెంట్ పడమట నాయుడుపాలెం గ్రామం నుండి కుర్చేడు వస్తుండగా మార్గమధ్యంలో డాక్యుమెంట్లు పోయినవి. ఎవరికన్నా దొరికిన యెడల 8919912160 నెంబర్ కి ఫోన్ చేసి అందించగలరు.

## జిల్లా స్థాయి ఉపాధి హామీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణం టౌన్ హాల్ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై జిల్లా స్థాయిలో క్షేత్ర సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఐఏఎస్ మైలవరపు కృష్ణ తేజ పాల్గొన్నారు అనంతరం పంచాయతీరాజ్ శాఖ నిధులతో కొత్తపాలెం నుండి కోటప్పకొండ వరకు చేపట్టిన రోడ్ ను పరిశీలించారు ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు మరియు ఐఏఎస్ మైలవరపు కృష్ణతేజ కోటప్పకొండలోని త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉచిత వైద్య శిబిరాలు : ప్రత్తిపాటి పుల్లారావు



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయి అని చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పుటిగంపు సరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పుల్లారావు ప్రారంభించారు.విజయవాడ హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్, గుంటూరు హెల్త్ కేర్ హాస్పిటల్, శ్రీకృష్ణ శ్రీ మెడికల్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ (పాప్ స్మియర్, పిఎస్ఏ, సిఏ 125) (రూ.5 వేల విలువైన పరీక్షలు), గుండె జబ్బులకు సంబంధించి బిపి, షుగర్, ఈసీజీ, టు డి, ఎకో, పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ ఫారుక్ ఖాన్, డాక్టర్ వినోద్ ఆధ్వర్యంలో 250 మంది శిబిరంలో వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ పుట్టిగంపు వెంకటేశ్వరరావుతెలియజేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## సాయి ఆదిత్య స్కూల్లో 32వ వార్షికోత్సవ వేడుకలు




**గుంటూరు మేజర్ న్యూస్:** స్థానిక రింగ్ రోడ్‌లోని "సాయి ఆదిత్య స్కూల్" నందు 32వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి మాట్లాడుతూ ఈ "సాయి ఆదిత్య" స్కూల్ గత 32 సంవత్సరాల నుండి ఈ పట్టణలో విలువలతో కూడిన బోధన అందిస్తున్నారని, విద్యార్థులందరూ మంచి ప్రవర్తన, సమాజం పట్ల దేశభక్తిని అలవరచుకోవాలని తెలియచేసారు. మరో ముఖ్య అతిధి దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు పాటించి మంచి నడవడిక కలిగి ఉండాలని తెలిపారు, మరొక అతిధి ఈమని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ దేశం కోసం ఎంతో కొంత సేవ చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ మోదెపల్లి రవీంద్రబాబు, సూరె రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ , సుజాత, వైస్ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఇన్చార్జ్ సుబ్బారాయుడు, కృష్ణారావు, కోటీనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మంచి ప్రవర్తనతో మెలిగితే రౌడీషీట్లను తొలగిస్తాం అని, ప్రతి వారం వస్తాం...! ఏమవుతుందిలే అనుకుంటే మీ ఇష్టం..! ఇకనుండి మీ కుటుంబ సభ్యులతో పాటు కలిసి కౌన్సిలింగ్ కి హాజరు కావలసి ఉంటుంది అని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఆదివారం వివిధ స్టేషన్లో అధికారులు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. తెనాలి డిఎస్పి జనార్ధన్ రావు ప్రతి పోలీస్ స్టేషన్ను సందర్శించి రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించగా, గుంటూరు వెస్ట్ డిఎస్పి అరవింద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నగరంపాలెం, పట్టాభిపురం, అరండల్ పేట పోలీస్ స్టేషన్ల రౌడీషీటర్లకు స్వయంగా కౌన్సెలింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకుని సత్ప్రవర్తన కలిగి చెడు అలవాట్లకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, తగాదాలు, సెటిల్మెంట్లు, దందాలు, బెదిరింపులు, కిడ్నాపులు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడరాదన్నారు. ప్రతి వారం వస్తాం...! ఏమవుతుందిలే అనుకుంటే మీ ఇష్టం...! ఇకనుండి మీ కుటుంబ సభ్యులతో పాటు కలిసి కౌన్సిలింగ్ కి హాజరు కావలసి ఉంటుంది. మీ భార్య, పిల్లలు ముందే మీకు కౌన్సిలింగ్ నిర్వహించవలసి ఉంటుంది. అది ప్రతి ఒక్కరు తప్పక గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. ఏ చిన్న నేరంలో గాని, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలలో గాని పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మీకు, మీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపునుండి అందే పథకాలను నిలిపివేయవలసినదిగా కూడా సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. మీ యొక్క ఫోన్ నెంబరు, ఆధార కార్డు నెంబరు, ఇంటి చిరునామా మొదలగు వివరాలు అన్ని పోలీసు వారి డేటా బేస్ లో ఉన్నాయని, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా మీ ప్రతి కదలికను మా పోలీసు వారు అనుక్షణం పసిగడుతూ ఉంటారన్నారు . కావున మీపై నిరంతర నిఘా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. మీరు ఏ చిన్న కేసులో లీనమైనా మీపై తీవ్రత స్థాయిలో చర్యలు ఉంటాయని, చిన్న తప్పు చేసినా భారీ స్థాయిలో మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని గుర్తుపెట్టుకోవాల న్నారు. యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్ల మీద నమోదైన పాత కేసులకు సంబంధించి త్వరితగతిన విచారణ జరిపించి వారికి శిక్షలు పడేవిధంగా కృషి చేస్తున్నామని,మీ భవిష్యత్తు మీ ఊహకు కూడా అందకుండా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పదేపదే నేరాల్లో, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటూ ఉంటే మీపై పీడీ చట్టం ప్రయోగించేమే కాకుండా వారిని జిల్లా బహిష్కరణ కూడా చేయడం జరుగుతుందన్నారు. సత్ప్రవర్తనతో మంచి నడవడికతో నడుచుకుంటే ఉన్నతాధికారులకు సిఫారసు చేసి మీపై ఉన్న రౌడీషీట్లను తొలగిస్తామన్నారు.కావున రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి నడుచుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, అసాంఘిక మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం వంటి చేయరాదని సూచిస్తున్నాం.

- **ప్రతి వారం వస్తాం..! ఏమవుతుందిలే అనుకుంటే మీ ఇష్టం**
- **ఇకనుండి మీ కుటుంబ సభ్యులతో పాటు కలిసి కౌన్సిలింగ్‌కు హాజరు కావాల్సి వస్తుంది**
- **మంచి ప్రవర్తనతో మెలికితే రౌడీ షీట్లను తొలగిస్తాం**
- **పోలీస్ అధికారులు**





# నూతన ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్యే చదలవాడ హాజరు





**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన పలు వ్యాపార దుకాణాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. ముందుగా నరసరావుపేట పట్టణంలోని 60 అడుగుల రోడ్ వద్ద ఏర్పాటు చేసిన షాజ్ బిర్యాని ఫ్యామిలీ రెస్టారెంట్, పల్నాడు రోడ్ లోని ఆవుల వారి విందు భోజనం ఫ్యామిలీ రెస్టారెంట్లను ఎమ్మెల్యే అరవింద బాబు ప్రారంభించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి శేఖర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహా సోలార్ పవర్స్ వ్యాపార సముదాయాన్ని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడతో కలిసి ప్రారంభించారు. అక్కడి నుంచి చిలకలూరిపేట బయలుదేరి వెళ్లారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లీలావతి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంటూరు ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి పాల్గొన్నారు. హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎంపీ కృష్ణదేవరాయలుతో కలిసి ఎమ్మెల్యే అరవిందబాబు, సుధారాజేశ్వరి దంపతులు కాపు కళ్యాణ మండపం శంకుస్థాపనకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మండపం కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. మండప నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

# అధికారమా"... ఇంత నిర్లక్ష్యమా..?





**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** ప్రజల దైనందిన జీవితంలో పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్తే... బాధ్యతాయుతంగా స్పందించి, చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన గ్రామస్థాయి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్న క్షేత్రస్థాయి అధికారుల విధి నిర్వహణలో అంకితభావం కనపడటం లేదు. వచ్చామా,వేలిముద్ర (బయోమెట్రిక్) వేసామా, లంచ్ బాక్స్ ఖాళీ చేశామా, సాయంత్రానికి సమయానికి వెళ్ళిపోతున్నామా..?!!అనే అంశాలపై ఉన్నంత ధ్యాస ప్రజల సమస్యలపై ఉండటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చేలా ఉపయోగపడతాయని పెంచుకుంటున్న నాటు కోళ్ళను వీధి కుక్కలు

- **పెంపుడు కోళ్లను తింటున్న వీధి కుక్కలు.**
- **ఫిర్యాదు చేసినా..స్పందించని పంచాయతీ అధికారులు.**

వేటాడి చంపి వేస్తున్నాయని స్థానికులు గోళ్లపాడు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా.. మీనమేషాలు లెక్కిస్తున్న మైనమిది.మండల పరిధిలోని గోళ్లపాడు ఎస్సీ కాలనీలో స్థానికులు నాటు కోళ్లను పెంచుకుంటున్నారు. కాలనీలో ఉన్న వీధి కుక్కలు బాగా ఎరిగిన పుంజులను కోడి పిల్లలు ఎత్తుకెళ్లి చంపి తింటున్నాయి. కోళ్లను తింటానికి అలవాటు పడిన వీధి కుక్కలు చెట్లకు కట్టేసిన పుంజులను సైతం చుట్టిముట్టి చంపేస్తున్నాయి.

ఇలా చాలా కోళ్లను నష్టపోతుండగా స్థానికులు గోళ్లపాడు పంచాయతీ కార్యదర్శి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. కార్యదర్శి స్పందిస్తూ ఈ కుక్కలను ఇప్పుడే ఏమి చేయలేమని, నవంబర్లోనే కుక్కలను పట్టిన బిల్లు బాధ్యులకు చెల్లించామని విడ్డూరపు వాదన చేస్తున్నారు. ఇదే విషయాన్ని మండల పంచాయతీ విస్తరణాధికారి రూపవతి దృష్టికి తీసుకెళ్లగా.. కొద్దిరోజులు లేటుగా అయినా బిల్లు పెట్టుకునే అవకాశం ఉందని, కార్యదర్శి తో మాట్లాడి ముందు సమస్యను పరిష్కరిస్తామన్నారు.వృద్ధులు, చిన్నారులు రాత్రి వేళల్లో వీదుల్లో వెళ్ళటానికి, నాటు కోళ్ల పెంపక్కానికి తీవ్ర ఇబ్బందిగా మారిన వీధి కుక్కలను చంపకుండా పట్టి.. దూర ప్రాంతాల్లో వదిలివేసి ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏపీ ఎస్ఆర్ఎం-కార్నెజీమెలన్ మధ్య అవగాహన

### కృత్రిమ మేధ అభివృద్ధి, విజ్ఞానాత్మక బోధనలో పరస్పర సహకారం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కార్నెజీ మెలన్ యూనివర్సిటీ (యూఎస్ఏ), ఏపీ. ఎస్ఆర్ఎం యూనివర్సిటీల మధ్య విజ్ఞానాత్మక విద్యాబోధన, సంయుక్త పరిశోధనలతో కూడిన అవగాహన కుదిరింది. కార్నెజీ మెలన్ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్సుకు విశ్వ వ్యాప్తంగా కృత్రిమ మేద, మెషీన్ లెర్నింగ్ పరిశోధనల్లో ఎంతో పేరుంది. ఇటువంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీ సహకారాన్ని పొందడం అవసరమని భావించిన ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యాబోధన, పరిశోధన రంగాల్లో సమగ్రమైన అవగాహన కుదుర్చుకుంది. దీనివల్ల కార్నెజీ మెలన్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ, పరిశోధకులతో నేరుగా కలిసి పనిచేసే అవకాశం ఎస్ఆర్ఎంకు లభిస్తుంది. ఏపీ ఎస్ఆర్ఎంలో పరిశోధనా సామర్థ్యాలను మరింత మెరుగు పర్చుకోవడానికి ఈ అవగాహన దోహదపడుతుందని ఎస్ఆర్ఎం ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ పేర్కొన్నారు. ఈ సహకారం ఎస్ఆర్ఎంలో ఆధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ లను స్థాపించడానికి కూడా మార్గం సుగమం చేస్తుందన్నారు. ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన టీచింగ్ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్లు, కార్నెజీమెటన్లోని కృత్రిమ మేధకు చెందిన కీలక కోర్సులను అధ్యయనం చేసే అవకాశం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్నెజీ మెలన్ యూనివర్సిటీ సహకారం కృత్రిమ మేధ విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో కీలక మైలురాయిగా మారుతుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోదా పేర్కొన్నారు..

## యాలి వాహనంపై నరసింహుడు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన ఆదివారం స్వామివారు యాలివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్ఠింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంతపద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. వ్యాళీ %శ్రీ%వాహనమే యాలి వాహనం అంటారన్నారు. క్రూరమైన ఏనుగు మావటిని హింసించడానికి సిద్ధపడితే దాన్ని హింసించడానికి పులి సిద్ధపడిందన్నారు. హింసించే స్వభావం గల క్రూరులను శిక్షించి, సాధువులను రక్షించగలనని తెలియజేయడానికే యాలి వాహనోత్సవం జరుగుతుందన్నారు. యాలివాహన రూఢూడైన స్వామిని దర్శిస్తే దుర్మార్గుల వలన భయం నశిస్తుందన్నారు. గ్రామోత్సవం తోలుత దేవస్థానం నాలుగు మాడవీధులలో నిర్వహించి, అనంతరం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ కు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్లు, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి మంగళగిరి కి చెందిన స్వర్గీయ మురికిపూడి మాధవరావు ధర్మపత్ని పుష్పవేణి కైంకర్య పరులుగా వ్యవహ రించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.



# దైవజనుల ఆశీర్వచనాలతో ముగిసిన గుడారాల పండుగ





### హాజరైన లక్షలాది మంది క్రైస్తవ భక్తులు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** హొసన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 48వ గుడారాల పండుగ ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు లేమల్లలోని బ్రదర్ ఏసన్న దయాక్షేత్రంలో క్రైస్తవ విశ్వాసుల భక్తి ప్రపక్తల మధ్య ఉత్సాహంగా జరిగింది. పండుగ చివర రోజు ఉదయపు ఆరాధన 9 గంటల నుండి మధ్యాహ్నాం 3 గంటల వరకు జరిగింది. దైవజనులు పాస్టర్ రాజు, సీనియర్ పాస్టర్ జాన్ వెస్లీ హొసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షులు అబ్రహం తదితర దైవజనుల ఆశీర్వచనాల ఆశీర్వాదాల నడుమ 48వ గుడారాల పండుగ ముగిసింది.ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి కూడా దైవజనులు క్రైస్తవ విశ్వాసులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున నాలుగు రోజులు పాటు జరిగిన పండుగ దైవ సభలలో పాల్గొని దేవుని ఆశీస్సులను అందుకున్నారు. పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, వేమూరు



నియోజకవర్గ శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిరాల మ్యాని తదితర ప్రజా ప్రతినిధులు పండుగ వేడుకలలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా దైవజనులు జాన్ వెస్లీ, రాజు, అబ్రహాములు మాట్లాడుతూ ఈ నాలుగు రోజులు గుడారాల పండుగ అత్యంత ఉత్సాహంగా జరగడానికి ప్రభుత్వ విభాగాల అధికారుల సహాయ సహకారం మరువలేమన్నారు. వారందరికీ పేరు పేరునా హొసన్నా మినిస్ట్రీస్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. క్రైస్తవ విశ్వాసులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భయ భక్తులతో విశ్వాసముతో దేవునిని ఆరాధించు వారికి దేవుడు వరాలు అందజేస్తాడని తెలిపారు. దేవుని ప్రసన్నతను దేవుని సన్నిధిని వెతకాలని పేర్కొన్నారు. ప్రతిరోజు క్రైస్తవ విశ్వాసులు బైబిల్ చదువుతూ వాక్య పఠనం చేయాలని, ఆధ్యాత్మికతను బలపరుచుకోవాలని ప్రేమ విశ్వాసం సోదర భావంతో కలిసి మెలిసి సమాజాభివృద్ధిలో పాలి భాగస్తులు కావాలని పేర్కొన్నారు. 48వ గుడారాల పండుగకు వచ్చిన వారందరికీ దేవుని సన్నిధి తోడుగా ఉంటుందని ఆశీర్వాదాలు కలుగుతాయని పేర్కొన్నారు. గుడారాల పండుగ నూరంతలుగా ఫలించడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని ముఖ్యంగా హొసన్న మినిస్ట్రీస్ సేవకులు దైవజనులకు క్రైస్తవ విశ్వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. చివర ముగింపు ప్రార్థనను పాస్టర్ రాజు చేసి దేవునిని మహిమ పరిచారు. గుడారాల పండుగ కు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ముగింపు ప్రార్థనతో ఆశీర్వాదాలు అందించారు.

## కుంచనపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు ఆదివారం అందజేశారు. తాడేపల్లి మండలం, కుంచనపల్లికి చెందిన గంధం ఉమామహేశ్వరికి రూ 65,000 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగొలు కోటేశ్వరరావు, దాశెట్టి అరుణ, జనసేన నాయకులు పసుపులేటి అశోక్, కొవ్వూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మంగళగిరి... ఛలో పిఠాపురం పోస్టర్ల ఆవిష్కరణ



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఈ నెల 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గ పరిధి చిత్రాడ వద్ద జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రిక ను కుంచనపల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈ నెల 14 వ తేదీన జరుగనున్న ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని కోరారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం నుంచి భారీ సంఖ్యలో జనసైనికులు తరలివెళ్లానున్నారని చెప్పారు.అధికారంలో భాగస్వామైన తరువాత మొట్ట మొదటి సారి పిఠాపురంలో ఆవిర్భావ దినోత్సవం జరగనుందని, ఈ సభ ను మంగళగిరి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనం సైనికులు తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటి అశోక్,ప్రధాన కార్యదర్శి లాల్ చంద్,తిరుమలశెట్టి శ్రీధర్, గ్రామ అధ్యక్షులు లింగా శ్రీకాంత్,అంకం కాళీ కృష్ణ,మేకల రాజా,గంజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకుల బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** బాపట్ల జిల్లా నగరం మండల కేంద్రంలో ఎరుకుల బాధిత కుటుంబానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు బియ్యం కందిపప్పు నూనెలు బట్టలు దుప్పట్లు తిను బండారాలు ఆదివారం నాడు అందజేయటం జరిగింది. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ సెక్రటరీ జి ఆర్ భగత్ సింగ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల ఎస్టి బాలిక అత్యాచారానికి గురై రెండు వారాలు గడుస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మార్వో స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి బాధ్యత కుటుంబాన్నిఅన్ని విధలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ బహుజన ఫ్రంటు రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, ఆర్పిఐ పార్టీ కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగాలోక్ అదాలత్.. 255 కేసులు రాజీ





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో 255 కేసులు రాజీ జరిగాయి. సివిల్ జడ్జి సీనియర్ డివిజన్, న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ తౌశిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ నిర్వహించరు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 6 కేసులు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 47, ఫస్ట్ అడిషనల్ జూనియర్స్ జడ్జి కోర్టులో 88, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 111, 3 పి .ఎల్. సి కేసులు, 2,64,15,387 అవార్డు అయినా నగదు తో పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డివిజనల్ పోలీసు అధికారులు, పోలీసులు, కోర్టు సిబ్బంది కక్ష దారులు తదితరులు ఉన్నారు.

# "మహిళలు తమ ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ పెట్టాలి"

## డాక్టర్ డి.పద్మజ, గైనకాలజిస్ట్




**గుంటూరు మేజర్ న్యూస్ :** కుటుంబ బాధ్యతలలో అత్యంత కీలక పాత్ర పోషించే మహిళలు తమ ఆరోగ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ పెట్టాలని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ డి. పద్మజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ మీటింగ్ హాల్లో ఆదివారం ఉదయం నిర్వహించిన మహిళల ఆరోగ్య సమస్యలపై శాస్త్రీయ అవగాహన సభ- ఉచిత వైద్య సలహా శిబిరంలో డాక్టర్ పద్మజ పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ మేనేజర్ పి .నిర్మల రాణి అధ్యక్షత వహించారు. డాక్టర్ పద్మజ ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేడు స్త్రీలలో వయస్సుతో నిమిత్తం లేకుండా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని యుక్త వయస్కుల లోనూ ఋతుస్రావ సమస్యలు, వంధ్యత్వం (పిల్లల పుట్టకపోవడం )మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. అంతేకాక మహిళల ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మహిళల్లో ఎక్కువగా ఎనీమియా (రక్తహీనత) విటమిన్ డి ,విటమిన్ బి12 లోపాలను గుర్తించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా సర్వీస్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ, అండాశయ క్యాన్సర్లు కూడా పెరిగిపోతున్నాయన్నారు. తొలి దశలోనే మహిళల ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యుని సంప్రదిస్తే చికిత్స చాలా సులభం అవుతుందన్నారు .ఫలితంగా ఆర్థిక, ఆరోగ్య నష్టాలను అరికట్టవచ్చునన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లలో జీవనశైలిలో మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళల ప్రయోజనార్థం ఎస్ హెచ్ ఓ సంస్థ అది తక్కువ రేట్లకే మార్చి నెల అంతా అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం అభినందినీయమన్నారు. ఎంతో ఖరీదైన హార్మోన్స్ విటమిన్స్ ,క్యాన్సర్ పరీక్షలతో పాటు కంప్లీట్ హెల్త్ చెకప్ పరీక్షలను అత్యంత తక్కువ రాయితీతో అందించటం హర్ష నీయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల వినియోగించుకో వాలన్నారు. అలానే సర్వైకల్ క్యాన్సర్ నిరోధంలో హెచ్. పి.వి వ్యాక్సిన్ ఎంతగానో దోహదపడుతుందని, 12 ఏళ్లలోపు మహిళలు రెండుమోతాదులు 12 ఏళ్ళు పైబడిన మహిళలు 3 మోతాదులు తీసుకోవడం మంచిదన్నారు. సభానంతరం ఎస్ హెచ్ ఓ లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది పీ నిర్మల రాణి ,మల్లేశ్వరి, లీలావతి, పావని ,జ్యోతిక ,బెబి మాలిని, నర్సమ్మ లతో పాటు కవియిత్రి,రచయిత్రి , ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్, పింగళి భాగ్యలక్ష్మి ,వైద్యులు ,డాక్టర్ డి. పద్మజ ,అనుగ్రాఫిక్స్ డిజిటల్ డిజైనర్ జ్యోతి,టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజర్ శ్రీలేఖ, లక్ష్మీ, సామ్రాజ్యం తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సభానంతరం డా. డి పద్మజ ,స్త్రీలలో ఆరోగ్య సమస్యల బాధితులను పరీక్షించి ,వైద్య సలహాలు అందజేశారు.

# కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట సత్తెనపల్లి రోడ్ లో శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణమండపానికి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వారి సతీమణి సుదారాజేశ్వరీ,శ్రీ కృష్ణదేవరాయల కాపు భవన్ సెక్రటరీ అల్లంశెట్టి మోహన్ రావు వారి సతీమణి అంజలి శంకుస్థాపన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ ఈ కాపు కళ్యాణమండపాన్ని సంవత్సరం లోపల పూర్తి చెయ్యడానికి నేను కృషిచేస్తానని,కాపులంతా ఐక్యంగా ఈ కళ్యాణమండపాన్ని పూర్తి చెయ్యాలని ఎమ్మెల్యే చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీ కృష్ణదేవరాయల కాపు భవన్ ఛైర్మెన్ పోతుల శంకర్ ,కాపు పెద్దలు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు





**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం మంగళగిరి పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ మహిళ పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆమె అన్నారు. బీసీల కోసం వారి అభివృద్ధి కోసం టిడిపి పార్టీ మాత్రమే కృషి చేస్తుందని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకువచ్చేందుకు డ్వాక్రా సంఘాలు, వెలుగు లాంటి ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 30 సంవత్సరాల క్రితమే తీసుకువచ్చారని అన్నారు. ఎన్టీ రామారావు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మహిళలకు అన్ని విభాగాలలో సమానత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఆస్తిలో హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది ఎన్టీఆర్ అని అన్నారు. తాను మహిళగా ఉంటూ ఎన్నో కష్టాలను పడి ఈ స్థాయికి ఎదగడం జరిగిందని ఆమె అన్నారు. ధైర్యంగా ఉంటేనే మహిళలు సమాజంలో ముందుకు రాగలుగుతారని ఆమె అన్నారు. నేడు స్పేస్ నుండి గల్లీ వరకు మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం

- **మహిళా సాధికారతకే డ్వాక్రా సంఘాలు, వెలుగు ప్రాజెక్ట్ లు**
- **బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత**

మహిళా అధ్యక్షురాలుగా ఎస్ జయశ్రీ ప్రమాణ స్వీకారం చేసి మాట్లాడుతూ సమాజంలో ఉన్న మహిళలు నేటికీ అనేక హత్యలకు దాడులకు అత్యాచారాలకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే విద్యను అభ్యసించాలని ఆమె అన్నారు. రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలంటే విద్య తప్పనిసరిగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షురాలు వావిలాల సరళా దేవి , పద్మశాలి కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ పారేపల్లి విజయలక్ష్మి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్ రావు , రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర కోఆర్డినేటర్ బ్రహ్మానంద శర్మ, రాష్ట్ర ట్రెజరర్ కన్నా మాస్టారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాదుగున్నల శ్రీను, కొల్లూరు హనుమంతరావు, శివరాం బాబాజీ, సోమరాజు, జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడత శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్, యువజన అధ్యక్షుడు ఆలా శివాజీ యాదవ్, గుంటూరు పట్టణ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి యనుమల నర్సింహారావు, పట్టణ అధ్యక్షురాలు గొడ్డెల గల జయలక్ష్మి, ఇసునూరి నగేష్, సుబ్బారావు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి బీసీ సంక్షేమ సంఘం హితులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో రాణించిన మహిళా ప్రముఖులు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్స్ బి చంద్రిక, జి సాయి రేవతి, ఎస్.కె సాదియా అల్మాస్, నాగం జ్ఞాన దివ్య, డాక్టర్ సుస్మిత, డాక్టర్ పి గిరిజ ఎర్రబాలెం జడ్పీ స్కూల్ ప్రిన్సిపల్ సుష్మ తదితరులను ఘనంగా సన్మానించారు. అలానే మంగళగిరి టిడ్కో గృహాల వద్ద మహిళలచే ముగ్గుల పోటీలు మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలు నిర్వహించి అందులో విజేతలుగా నిలచిన వారికి బహుమతులు అందజేశారు. ఐదుగురు పేద మహిళలకు శ్రీమంతాల కార్యక్రమం జరిపించారు. ముందుగా ప్రజానాట్యమండలి నాయకులు కంచర్ల కాశయ్య మహిళల మీద పలుగేయాలను ఆలపించి ప్రజలను ఉత్తేజంపజేశారు. చివరిగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన అందరికీ శాలువాలతో ఘనంగా సన్మానించి షీల్డు బహుకరించారు.

# అడవులను.. ఆదివాసీలను కాపాడుకుందాం

**గుంటూరు రూరల్ మేజర్, న్యూస్ :** అడవులను.. ఆదివాసీలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని కోలా నవజ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి గుంటూరు జిల్లా నిర్మాణం కోసం సన్నాహక సమావేశం స్థానిక ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ చిలుకా చంద్ర శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దండా కారణ్యంలో ఆదివాసి కాళ్ళ క్రింద ఉన్న ఖనిజ సంపదలను కార్పొరేట్లకు అప్పగించాలని ఒప్పందలు చేసుకున్నదని అందులో భాగమే అడవిలో ఉండే ఆదివాసులను ఖాళీ చేయించాలని, అడవిలో సైనిక మినటరీ క్యాంపులు పెట్టి ఆదివాసులను ఎన్కౌంటర్ల పేరుతో చంపుతున్నారన్నారు. ఆదివాసీలు చేస్తున్న ఉద్యమాలకు సంఘీభావంగా ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు. అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి గుంటూరు జిల్లా నిర్మాణం జరిగినది. జిల్లా కన్వీనర్గా కోలా నవజ్యోతి, కొ-కన్వీనర్లుగా బి.శ్రీనివాస్ నాయక్, వేల్పూరి



నరసింహారావు, ఎన్ పోతురాజు, ఉన్నం రాణి, డి.సుధాకర్, ఎన్.నీలాంబరం, ప్రభాకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోలా నవజ్యోతి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లతో కుమ్మక్కై అడవులను, కొండలను, గుట్టలను ధ్వంసం చేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారన్నారు. అడ్డుకుంటున్న ఆదివాసీలను, విప్లవకారులను ఎన్కౌంటర్ల పేరుతో చంపుతూ పచ్చని అడవిలో నెత్తుటి ఏరులు పాపిస్తున్నారన్నారు. పర్యావరణాన్ని, అడవులను, ఆదివాసీలను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ప్రసాద్ విరసం, కె.రవిచంద్ర నిర్బంధ వ్యతిరేక పోరాట కమిటీ వై.వెంకటేశ్వరరావు పిడిఎం, బి.కొండారెడ్డి పీకేఎస్, బి అంజమ్మ అమరుల బంధుమిత్రుల సంఘం, పాటిబండ్ల కోటేశ్వరరావు ప్రజా పోరు, సాదు మాల్యాద్రి బహుజన పొలిటికల్ సెంటర్ దేన్నిస్ రాయ్ బహుజన డెమొక్రటిక్ ఫ్రంట్, ఎస్ కే ఖాజావలి ముస్లిం హక్కుల పోరాట కమిటీ, కే కృష్ణ కే ఎన్ పి ఎస్, కోటేశ్వరరావు సి ఎల్ సి ఎస్ కె మస్తాన్ వలి పిడిఎం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మంగళగిరి పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణంకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. కొత్తపేటకు చెందిన మోర్ల లక్ష్మికి రూ. 2,57,143/- విలువైన చెక్కును, భగత్ సింగ్ నగర్‌కు చెందిన సయ్యద్ రోషన్ జమీర్‌కు రూ. 50,378/- వేలు, 28వ వార్డుకు చెందిన శిఖ కోటేశ్వరరావుకు రూ 94,980 /- విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్‌లు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గానికి అధిక సంఖ్యలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సైనాదం శ్రీనివాసరావు, తురకా వీరశేఖర్ బాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్దార్ దిడ్లా సత్యానందం, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, కోపూరి రాంబాబు, కురగంటి చంటి, ఒకొల్లు దేవరాజు, చుక్క ఏసోబు, కొరముట్ల రమేష్ బాబు, కొరముట్ల రాజా, షేక్ సలీం బాషా, సయ్యద్ ఖాదర్ హుస్సేన్, సయ్యద్ ఖలీల్, మోదీ తిరుపతయ్య, పినపల ప్రభాకర్ రావు, పాలకొల్లు నగిరెడ్డి, వర్ల రమేష్, కలికురి రమేష్ బాబు, నిమ్మన నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని టిడ్కో గృహ సముదాయంలో బి13 వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో పట్టణ వికాస తరంగిణి, మహిళ ఆరోగ్య వికాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల మహిళ వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, వీఐఏ, కాల్పోస్కోపీ, పాప్ స్మియర్ తదితర పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ బీ ఉష, డాక్టర్ గిరిజ వైద్య సేవలు అందించారు. శిబిరములో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరిజ మాట్లాడారు. మహిళలకు వైట్ డిశ్చార్జ్, ఎక్కువ బ్లీడింగ్, పీరియడ్స్ రెగ్యులర్ గా రాకపోయినా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళల్లో బ్రెస్ట్, సర్వేకల్ క్యాన్సర్స్ ఎక్కువగా వస్తున్నాయన్నారు. సర్వేకల్ క్యాన్సర్ వలన ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక మహిళ చనిపోతుందన్నారు. ఏడాదికి 70 వేల మంది మహిళల్లో కొత్తగా క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. 2040 సంవత్సరానికి 100% మహిళల అందరికీ స్క్రీనింగ్ టెస్ట్ లు జరగాలని డబ్ల్యూహెచ్ఓ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య వికాస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పీ రుక్మిణి, జిల్లా కోఆర్డినేటర్ జే పద్మావతి, వికాస తరంగణి పట్టణ అధ్యక్షులు నందం జోగేంద్ర చక్రవర్తి, ప్రతినిధులు నందం విజయలక్ష్మి, చిన్ని విజయలక్ష్మి, శారద, జేవీ నారాయణ, గట్టు బాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం (పి జి ఆర్ ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుంది. మండల స్థాయి అధికారులతో గ్రీవెన్స్ నిర్వహించబడని, ఈ అవకాశాన్ని మండల ప్రజానీకం సద్వినియోగ పరచుకొనవలసింది తాసిల్దార్ ఎస్. చక్రవర్తి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## పార్టీకి ఎనలేని సేవ చేసిన గుంటుపల్లి

### గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు తెదేపా పార్టీకి చేసిన సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. దాచేపల్లి నగర పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు గుంటుపల్లి నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగింది. కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. . ముందుగా గుంటుపల్లి స్వగృహం వద్ద కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన నాగేశ్వరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ, గుంటుపల్లి నాగేశ్వరరావు తో నాకు 30 సంవత్సరాల నుంచి అనుబంధం ఉందని, సొంత కుటుంబ సభ్యులుగా కలిసి రాజకీయ జీవితాన్ని కొనసాగించామని, మూడుసార్లు జాతీయ నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ గా పనిచేశారని కొనియాడారు., పార్టీ అధిష్టానం ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టిన సక్రమంగా పనిచేస్తారని , పార్టీ అధికారంలో లేకపోయినా గత ఐదు సంవత్సరాలు ఎంతో కష్టపడి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేశారన్నారు., దురదృష్టవశాస్తూ అనుకోని విధంగా ఆయన మరణించడం బాధాకరమని , విచారణ వ్యక్తం చేశారు . గుంటుపల్లి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని నేను ఆదుకుంటానని భరోసా కల్పించారు. అనంతరం 1000 మందికి ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులుకూరి కాంతారావు, మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి, తంగేళ్ల శ్రీనివాసరావు, డీసి చైర్మన్ పగడాల భాస్కరరావు, నర్రా పుల్లయ్య, సొసైటీ నారాయణ, నెల్లూరి రామకోటయ్య, వేముల తిరుమల కుమార్, చింతపల్లి హసన్ అహ్మద్ , కూరాకుల నాగేశ్వరరావు, మామిడి చంద్రశేఖర రావు, చిలుముల దుర్గారావు, ముశ్యం శ్రీనివాసరావు, చికెన్ జానీ భాష, షేక్ వలి, నాయబ్ అబ్దుల్లా, గుంటుపల్లి వెంకటేశ్వర్లు, పూసల హఫీస్ తదితరులు పాల్గొన్నారు.



# నాడు కళకళ.. నేడు వెలవెల




**పెదకాకాని, మేజర్ న్యూస్ :** గ్రామస్తులు, గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమిటీ వారి ఆధ్వర్యంలో డాక్టర్లు, నర్సులు, సిబ్బంది అందుబాటులో ఉండి పేషంట్లతో, పచ్చని చెట్లు, పూల తోటలతో నాడు కళకళలాడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేడు అటువంటి ఏమి లేకపోవడంతో కళావిహీనమై వెలవెల పోతుంది. మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన కొండమడుగుల రామిరెడ్డి రెండు ఎకరాలు దానమిచ్చారు. 1994లో ఒక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశారు. జన్మభూమి నిధులు 50%, నిధులు, గ్రామపం ప్రజలు విరాళం 50% నిధులతో 4 గదులు, కాంపౌండ్ వాల్ నిర్మించారు. 1994-95 అభివృద్ధి కమిటీ ఏర్పాటుచేసి జొన్నల వెంకటరెడ్డి చైర్మన్ గా ఉన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పడడానికి ఎన్నో ఆటంకాలు వచ్చాయి. చివరకు 2008లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెనిగండ్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు అయింది. దీంతో 2012లో ఆమోదముద్ర పొంది,2013 న శంకుస్థాపన చేసి ఎన్ హెచ్ ఆర్ ఎం నిధులతో నూతన భవన నిర్మాణం ప్రారంభించారు. దీనికి

## దీనావస్థలో వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పులగం సామిరెడ్డి రూ. 2 లక్షల విరాళంతో గదులు 2, ఒక మీటింగ్ హాల్ నిర్మించారు. గ్రామస్తులు, పెద్దల సహాయ సహకారాలతో ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్మించుకున్నారు. ప్రతి నెల 9వ తేదీన ఎన్నారై ఆసుపత్రి నుండి స్త్రీల వైద్య నిపుణులు వచ్చి గర్భిణీలకు, మహిళలకు శ్రద్ధతో చూసేవారు. ఎటువంటి అవసరాలు వచ్చినా ఆసుపత్రి సిబ్బంది గ్రామ పెద్దలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వారితో సంప్రదించి పరిష్కరించుకునేవారు. పి. హెచ్.సి పరిధిలో




మూడు నియోజకవర్గాలు పొన్నూరు, ప్రత్తిపాడు , తాటికొండలలోని 6 గ్రామాలైన వెనిగండ్ల తోపాటు కంతేరు, పెదకాకాని, కొప్పురావూరు, రెడ్డిపాలెం, జొన్నలగడ్డ గ్రామాల నుండి పేషెంట్లు, గర్భిణీ స్త్రీలు వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చేవారు. వైద్య విషయంలోనూ,పరిశుభ్రత విషయంలోనూ ఎటువంటి లోపాలు లేకుండా చూసేవారు. 3 సం. రాలలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉత్తమ ఆరోగ్య కేంద్రంగా ఎంపికయింది. అప్పట్లో 4 జాతీయ అవార్డులు అందుకుంది. అవార్డులకు 2017 -18 లో జిల్లా తరఫున కాయకల్ప అవార్డులతో పాటు రూ. 2 లక్షలు, 2018లో వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య పరిశుభ్రంగా ఉన్నందువల్ల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రశంశా పత్రం, ఎన్ క్యూ ఏసి అవార్డుతో ఏడాదికి రూ. 2 లక్షలు చొప్పున 3.సం పాటు రూ. 6 లక్షలు అందుకుంది. సిమెంట్ రోడ్లు, పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్టించుకోని నాథుడే లేక కళావిహనమై వేలవేల పోతుంది. ఇప్పటికైనా గ్రామ పెద్దలు, గ్రామస్తులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శ్రద్ధ వహించి పూర్వ వైభవం తేవాలని ప్రజలు కోరుతున్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి. ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
పి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.